విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 14, ఆగస్టు 2024 — 8 పేజీలు

సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్ వై.ఓ.నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలోనీ కమిషనర్ వై ఓ నందన్ మధ్యాహ్న విసిట్లో భాగంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఓల్డ్ కలెక్టరేట్ 25 వార్డ్ రాధాకృష్ణ నగర్ సచివాలయం 24వ వార్డ్ కో-ఆపరేటివ్ కాలనీ వన్ సచివాలయములను ఇంజనీర్ విభాగ అధికారులు, ప్లానింగ్ విభాగ అధికారులు, పబ్లిక్ హెల్త్ విభాగ అధికారులు నగరపాలక సిబ్బందితో కలిసి పరిశీలించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పరిశీలిస్తూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నగరపాలక సంస్థ నుండి చేయు పనుల యొక్క వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఇంజనీరింగ్ విభాగం నుండి చేయవల సిన పనులలో భాగంగా ప్రజలకు సిట్టింగ్ ఏర్పాటు త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పారిశుద్ధ విభాగం అధికా రులతో మాట్లాడుతూ పారిశుద్ధ్యం నందు ఎటువంటి జాప్యం ఉండరాదని అక్కడికి -2లో

ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులు

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్రంలో నెలకొన్న భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మ కంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుందని రాష్ట్ర రవాణా క్రీడల శాఖామాత్యులు, జిల్లా మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా మంత్రివర్యుల అధ్యక్షతన రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా మంత్రివర్యులు మాట్లాడుతూ మన ప్రభు త్వం ఏర్పడిన తర్వాత ఈ ఐదు సంవత్సరాలలో చేయవలసిన పని ఏదైనా ఉందంటే అది రైతు కంట్లో నీరు తుడిచే బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడానికి ఇంత త్వరగా రెవిన్యూ సదస్సుల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం పై ముఖ్య మంత్రికి రెవిన్యూ మంత్రికి మనందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా. అలాగే ముఖ్యంగా వంశపార పర్యంగా సంక్ర మించే భూమి మన పేరున లేకపోతే ఎంత నరకయాతన అనుభవి స్తామో మనకందరికీ తెలుసు. కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వి నియోగం చేసుకోవా లి. గ్రామాలలో ఎప్పుడెప్పుడు ఏ తేదీలలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్న సమాచారాన్ని ముందు గానే ఆ గ్రామాలలో ప్రదర్శించాలి అలాగే టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియ జేయాలని కలెక్టర్కు అధికారులకు మంత్రి సూచిం చారు. జిల్లాలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ పరంగా ఏవైతే భూ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించే దిశగా ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని ఆగస్టు 15న జిల్లా మంత్రిగారు లాంచనంగా ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. గ్రామాల్లో నిర్వహిం చే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ముందుగానే ప్రకటిస్తామని అలాగే టామ్ టామ్ ద్వారా గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తామని చెప్పారు. సమావేశంలో అందిన సూచనలు సలహాలను కూడా -5లో

అందని ద్రాక్షగా

ఉచిత ఇసుక

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్

కడప నగర ప్రజలకు ఇసుక ఉచితం అనే మాట అందని ద్రాక్షగా మారింది. కూటమి ప్రభుత్వం వస్తే పనులు త్వరగా పూర్తి చేసుకోవచ్చని, కూలి పనులు అందుబాటులో నికి వస్తాయని ఆశపడ్డ కూలీలకు భంగపాటు ఎదురైవుతోం ది. నిన్నటి వరకు వైసీపీ పాలనలో ప్రజలకు దూరంగా ఉన్న ఇసుక ధరలు ప్రస్తుతం అకాశ్నంటెలా ఉండటం తో పనులు ఆలస్యం అవుతున్నాయని పలువురు లబ్దిదారులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఒక లారీ ఇసుక రూ.12 వేల నుండి 13 వేల వరకు అందుబాటులో ఉండేదని అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఇసుక రీచ్ లు దూరంగా ఉన్నందున ట్రాన్స్పోర్ట్ చార్జీలంటూ అది రూ.15 వేల నుండి 20 వేల వరకు -5లో

గంజాయి బ్యాచ్‌పై..

పోలీసుల దాడులు

12 మంది అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి : గంజాయి బ్యాచ్ పై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడిలో గంజాయి సేవిస్తున్న 12 మంది యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ. 46000 విలువగల రెండు కిలోల గంజాయి, మత్తు నిచ్చే రూ. 14.400 విలువగల సిగరెట్లను సీజ్ చేశారు. గాంజా సేవించేందుకు ఉపయోగించే సామాగ్రిని సైతం స్వాధీనం చేసుకున్నా రు. ఈ మేరకు మంగళవారం స్థానిక తాలూక పోలీస్ స్టేషన్లో కేసు వివరాల ను డిఎస్పి కొండయ్య నాయుడు, రూరల్ సర్కిల్ సీఐ రమేష్, -5లో

విద్యా సామగ్రి వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రూరల్ డెవలప్ మెంట్ ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఎర్రగుంట్ల ఆర్గనైజర్లు లీలావతమ్మ, హన్నా సుశీల, జాన్ ఆధ్వర్యంలో రూ.10వేలు విలువ చేసే విద్యా సామాగ్రిని స్థానిక మెయిన్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ దాతలు విద్యార్థుల పట్ల ఔదార్యం చూపడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పేద ప్రజల పక్షాన ఇలా ధాతృత్వం చాటుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి, స్వచ్ఛంద కార్యకర్త సంజీవరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పందులను తరలించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో యధేచ్ఛగా సంచరిస్తున్న పందులను దూర ప్రాంతానికి తరలించాలని వాటి యజమానులకు అధికారులు హుకుం జారీ చేశారు. మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్ ప్రాంగణంలో యజమానులతో అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ నరేష్‌బాబు, పుర కమీషనర్ రామకృష్ణ మాట్లాడుతూ పందుల యజమానులు వాటిని ఈ నెల చివరి నాటికి బయటి ప్రాంతాలకు తరలించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పందులను తామే తరలించేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పందులు పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిన నేపథ్యంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి భరోసా ఇచ్చారు. మంగళవారం నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం గొవిందంపల్లి గ్రామపంచాయతీలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నూకరాజు ఈశ్వరయ్య మృతదేహం పై, కోడూరు టౌన్ లోని కొత్త బజారుకు చెందిన అమర మాధవి మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి,దక్షిరాజు శివప్రసాద్, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్,కె వెంకటేష్,కామిశెట్టి పార్థసారథి, చలపాటి హరినాథ్, పోతురాజు సుమన్, కొప్పరపు అరవింద్ తదితరులు పాల్గొని మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్ నందన్

(మొదటి పేజీ తరువాయి) వచ్చి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఆ యొక్క ప్రారంభం అంతయు కూడా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటూ తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవా ల్సిందిగా పారిశుధ్య విభాగ అధికారులకు ఆదేశించారు. ప్లానింగ్ విభాగ అధికారుల తో మాట్లాడుతూ శకటం యొక్క తయారీ పనులను ఓల్డ్ కలెక్టరేట్ నందు పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రదర్శించు శకటం యొక్క వివరాలను అడుగుతూ పలు సూచనలను అధికారులకు సూచించారు. సచివాలయాల్లో సెక్రటరీలు వారు చేయుచున్న సర్వీసులను ప్రజలకు అందు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ కూడా వారికి కేటాయించి నటువంటి విధులను నందు ఎటువంటి జాప్యం ఉండరాదని సూచించారు.

ఐక్యూఏసీ బృందానికి వైవీయూ వీసీ ప్రశంసలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్ (ఐక్యూఏసీ) బృందానికి ఉప కులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి అభినందించా రు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) - 2024లో యోగివేమన విశ్వవిద్యాలయానికి 51 నుంచి 100 లోపు ర్యాంకు సాధిం చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఐక్యూఏసీ సంచాలకులు డా. ఎల్.సుబ్రహ్మణ్యం శర్మ, కమిటీ ప్రతినిధు లు డా.సుభోష్ చంద్ర, డా. కట్టా నరసిం హులు, డాక్టరు విజయలక్ష్మీ, దా రియాజున్నీసా, డా.లక్ష్మీప్రసాద్, డా. దాక్షాయణి, డా. కట్టా వెంకటేశ్వర్లు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు పత్రాలతో వారు వచ్చి ఉ పకులపతిని ఆయన చాంబరులో కలిశారు. పత్రాలు పరిశీలించిన మీదట ఐక్యూఏసీ బృంద కృషిని కొనియాడా రు. ఇదే పనితీరును కొనసాగిం చాలని సూచిం చారు. విశ్వవిద్యాలయ ప్రతిభ, ప్రమాణాల వాస్త విక రూపం ఈ ర్యాంకు అని భవిష్యత్తులో మొదటి ఏబైలో ఉండేందుకు కృషి చేయాల్సి ఉందన్నారు. ఈ ర్యాంకు సాధనలో అధ్యాపకుల కృషి కొనియాడదగినదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కులసచివుల ఎ ఆచార్య ఎస్.రఘు నాథరెడ్డి ఐక్యూఏసీ బృందాన్ని అభినందించారు. విశ్వ విద్యాలయానికి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు పట్ల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, స్కాలర్లు సంతోషం వ్యక్తం చేశారు.

జాతీయ టైక్వాండ్ పోటీలలో కేఎస్ఆర్ఎం స్కూల్ విద్యార్థులకు పథకాలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఈనెల 10, 11వ తేదీలలో తిరుపతిలో జరిగిన దక్షిణ భారత జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో కే.ఆర్.ఆర్. యం హైస్కూల్, నిరంజన్ నగర్, కడప కు చెందిన విద్యార్థులు తమ మొదటి ప్రయత్నం లోనే జి. తుషాంత్ (స్వర్ణం, కాంస్యం), డి.గురు యశ్వంత్ (స్వర్ణం,స్వర్ణం), యస్.మహమ్మద్ మన్సూర్ (స్వర్ణం, కాంస్యం), వి. సుహ్రుత్ (స్వర్ణం,స్వర్ణం), యస్. నవాజ్- ఉర్-రెహమాన్ (స్వర్ణం, స్వర్ణం) పథకాలతో చరిత్ర సృష్టించారు. మంగళవారం ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్. షేక్ ఇంతియాజ్-ఉర్-రెహమాన్ మాట్లాడుతూ కృషి వుంటే మనుషులు ఋషుల వుతారు అన్న నానుడిని మా విద్యార్థులు నిజం చేసి చూపారని, కఠోర శ్రమ, పట్టుదల, క్రమ శిక్షణతో కూడిన మాస్టర్ వెంకటేష్ మార్గ దర్శకత్వం తోనే ఇన్ని పథకాలు సాధించినందుకు మాస్టర్ ని, విద్యార్థులను ఘనంగా సత్కారిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో అమరవీరులను స్మరిం చుకుం టూ జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హర్ ఘర్ తిరంగ నినాదంతో జాతీయ జెండాలను పట్టుకొని భారతజాతి గర్వించ దగ్గ స్వతంత్ర వీరులను స్మరించుకుంటూ మైదుకూరు లోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా శ్రీకృష్ణదేవరాల సర్కిల్ నుండి మార్కెట్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశంలో యువత ఐక్యమత్య భావనతో మెలగాలని దేశ సేవలో అందరూ భాగస్వామ్యం పొంది దేశ పౌరునిగా సమాజంలో జరుగుతున్న విచ్ఛిన్నమైన శక్తులను ఎదుర్కొని నిలబడాలని ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఆయన సేవలు మరువలేనివని మనమంతా అతని బాటలో నడవాలని స్వాతంత్ర పోరాటంలో వీర మరణం పొందిన అనేక మందిని మనం దృష్టిలో ఉంచుకోవాలని యువత దేశం వైపు అడుగులు వేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ సిఐ మస్తాన్, ప్రైవేట్ స్కూల్స్ ఇంటర్నెట్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పార్టీలకతీతంగా అందరూ ఒకటిగా దేశభక్తిని చాటడం జరిగింది.

పారిశుద్ధ్యంపై క్షేత్రస్థాయి పర్యటన

విశాలాంధ్ర -రాజంపేట: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ పై సర్పంచులు మంగళవారం రాజంపేట మండలంలోని సర్పంచు లు కార్యదర్శులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఇందులో భాగంగా మండలంలోని కూచు వారిపల్లె గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న చెత్త సంపద నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తున్న దృశ్యాలను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ పై దానిని మార్కెటింగ్ చేసే విధా నంపై సర్పంచులకు కార్యదర్శులకు రిసోర్స్ పర్సన్లు రామ్మూర్తి, కొత్తపల్లిశ్రీధర్, చెమ్మ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. చెత్త సంపద కేంద్రంలోని ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండోరోజు శిక్షణ తరగతులను నిర్వహించి పంచా యతీలో చేపట్టవలసిన పారిశుధ్యం చెత్త సేకరణ ఇతర అంశా లపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూచు వారిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నరసిం హులు, మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు ,కూచివారిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది సచివాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గాలివీడు: తెలుగు దేశం ప్రభుత్వం భూసమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16 నుండి ప్రారంభిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులికుంట గ్రామం రెడ్డివారిపల్లి లో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండారెడ్డి మనుమరాలి వివాహ రెసెప్షన్ విందుకు హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం లో రైతుల భూములను అన్యాక్రాంత్రం చేసి భూ దందాలతో రైతులను నట్టేట ముంచారన్నారు. రైతుల భూముల సమస్య పరిష్కారం కోసమే ఈ నెల 16 నుండి సెప్టెంబర్ 30 వరకు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పార్థసారథి రెడ్డి, టీడీపీ నాయకులు నాగేశ్వర రావు, టోపీవలి, హరినాధ రెడ్డి, యువగళం సభ్యులు వెంకటరామి రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

100 మీటర్ల జాతీయ జెండాతో ఘనంగా ర్యాలీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం రాయచోటిలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి కలెక్టరేట్ ఆవరణంలో డిఆర్ఓ సత్యనారాయణ రావు, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, డిఎస్పి రామచంద్ర రావు, డిఎఫ్ఓ అనిల్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ నుంచి అన్నమయ్య సర్కిల్ మీదుగా మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో శ్రీ చైతన్య హై స్కూల్, రాజు హై స్కూల్, గిరిజన పాఠశాల, సాయి హై స్కూల్, సాయి ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తదితర విద్యాసంస్థల నుంచి సుమారు 2000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చివరిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞను("త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తామని, స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని గౌరవిస్తామని, భారతదేశ అభివృద్ధి మరియు పురోగతికి అంకితం అవుతామని") జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు.



పాఠశాల విద్యార్థులలో ఉప్పొంగిన దేశభక్తి

వేలాదిమంది విద్యార్థులతో పట్టణంలో భారీ ర్యాలీ - విద్యార్థులతో కలసి ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లి : స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థులు, యువత ముందుకు సాగాలని మదనపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మిషన్ కాంపౌండ్ నుండి ముందస్తు స్వాతంత్ర్యదినోత్సవ సంబరాల్లో భాగంగా వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన ముందుకు సాగింది. తొలుత మిషన్ కాంపౌండ్ నందు ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అలాగే విద్యార్థులతో కలసి అడుగులో అడుగు వేస్తూ ముందుకు నడిచారు. మదనపల్లి పట్టణంలోని అన్ని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు బ్యానర్లు, నినాదాలు, జాతీయ జెండాలు చేతబట్టి ముందుకు కదిలారు. దీంతో జాతీయ పండుగ ప్రత్యేకత ఉట్టిపడేలా మదనపల్లి పట్టణం దద్దరిల్లింది. భారీ ప్రదర్శన అగ్రభాగాన డిజే సౌండ్లతో జాతీయభావం చాటిచెప్పే పాటలతో స్ఫూర్తిని రగిలిస్తు వాహనం ముందుకు సాగడం, దానికి తోడుగా పిల్లన గ్రోవులు, చెక్క భజనలు, బళ్లారి డ్రమ్స్, వాయిద్య బృందాలతో ప్రదర్శన మిషన్ కాంపౌండ్ నుండి టౌన్ బ్యాంకు సర్కిల్, గాంధీ రోడ్డు, బెంగుళూరు బస్టాండ్, మల్లికార్జున సర్కిల్, బిసెంట్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ముందుకు సాగింది. ఈ భారీ ప్రదర్శనను పురస్కరించుకొని ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా డిఎస్పీ కొండయ్య నాయుడు పర్యవేక్షణతో సిఐలు, ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా రెండవ రోజు భారీ ప్రదర్శన విజయవంతంగా నిర్వహించడం పట్ల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఇందులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్, నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్ వలి, అపుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, విజయ భారతి డాక్టర్ ఎన్.సేతు, జ్ఞానోదయ స్కూల్ కామకోటి ప్రసాద్ రావు, సాయివిద్యా నికేతన్ శ్రీనివాస రావు, విద్యోదయ శ్రీనివాసులు నాయుడు, వివేకానంద విద్యా మందిర్ కృష్ణప్ప, బ్రహ్మర్షి కేశవరెడ్డి, గౌతమ్ స్కూల్ లక్ష్మీ నారాయణ, బ్రిలియంట్ హైస్కూల్ మొరుంపల్లి సహదేవ రెడ్డితో పాటు డిఎస్పీ కొండయ్య నాయుడు, పోర్ట్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ, బీదం గురునాథ్ యాదవ్, జెసిబివేణు, జీవి నాయుడు, విజ యమ్మ, భాస్కర్ నాయుడు, నక్కలదిన్నె శీనానాయక్, ఎస్టియు నాయకులు ఆర్.వి.రమణ ప్రైవేటు మరియు ప్రభుత్వ విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

కోమటి వాని చెరువులో

ఆక్రమణలు తొలగించండి: ఎమ్మెల్యే

పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే షాజహాన్

విశాలాంధ్ర-మదనపల్లి: పట్టణ నడిబొడ్డులో ఉన్న కోమటివానిచెరువులో ఆక్రమణలు తొలగించాలనిగత కొంతకాలంగా పేరుకుపోయిన వ్యర్థాలని తొలగించాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. మంగళవారం ఆయన కోమటివాని చెరువు సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షించారు. వ్యర్థ పదార్థాలను మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల ఆధ్వర్యంలో కార్మికులు తొలగించే పనులు చేపట్టారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పట్టణంలోని చెత్తాచెదారం పెద్దఎత్తున చెరువులోకి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెంటనే వ్యర్థాలను తొలగించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయన కోమటివాని చెరువు వద్దకు చేరుకొని వ్యర్థాల తొలగింపు పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురుగునీటి కాలువల ద్వారా కోమటివానిచెరువుకు వ్యర్థాలు భారీగా చేరాయన్నారు. త్వరలోనే చెరువు సుందరీకరణకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ ఖాజా బీ, యువ నాయకులు జునైద్ అక్బరీ, నాగూర్ వలి, నవీన్ చౌదరి, గంగారపు రామ్మూర్తి నాయుడు, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, రైస్ మిల్ శశి, బీదం గురునాథ్ యాదవ్, జెసిబి వేణు, బాలమాలి శేఖర్, మదితం రమణ, మంజు మరియు సచివాలయ అడ్మిన్లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఘనంగా ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర -వేంపల్లె: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మంగళవారం చక్రాయపేట మండలం సురభి నాగలగుట్టపల్లి గ్రంథాలయం నందు ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్డీఏ కూటమి పార్టీ సభ్యులు పాల్గొని నాగుల గుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులు కలిసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అఖండ భారత్ తెలుపుతూ వందేమాతరం నిలదీస్తూ కార్యక్రమం విజయవంతం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా బిజెపి నేషనల్ కౌన్సిలర్ నెంబర్ కె రామచంద్ర రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్, బీజేవైఎమ్ జిల్లా ఉపాధ్య క్షుడు సుమన్ నాయకులు సోము, దశరథ రాయల్ , తెలుగు దేశం పార్టీ నాయకులు సానే సుబ్బరామయ్య దాసరి రామకృష్ణ మేక్మంటి ఎల్లయ్య పగడాల పరమేశ్వర జనసేన పోలిశెట్టి సాయి కుమార్ చెంచయ్య బద్రి రాయల్ కుమార్ పవన్ కుమార్ జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ సంజీవ్ కుమార్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి

రెవెన్యూ సదస్సులు:తహశీల్దార్

విశాలాంధ్ర- రామ సముద్రం: భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రామసముద్రం తహసిల్దార్ నిర్మలాదేవి తెలిపారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అటవీ దేవాదాయ రెవెన్యూ పోలీస్ అధికారులతో రెవెన్యూ సదస్సులపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16 ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెవెన్యూ సదస్సులను ప్రారంభిస్తారని చెప్పారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు గ్రామాలలో 45 రోజులు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గౌనివారి విజయకుమార్ గౌడ్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ఆర్ఐ నాగరాజ రెడ్డెప్ప హెడ్ కానిస్టేబుల్ గంగిరెడ్డి సర్వేయర్ నాగరాజ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చిట్టిబాబు వీఆర్వోలు శేఖర్ రఘు రెహమాన్ జగదీష్ అశ్విని శ్రీనివాసులు పాల్గొన్నారు.

నగదు చోరీ

విశాలాంధ్ర -వేంపల్లె: స్కూటీ నుంచి రూ.30వేలు తస్కరించిన సంఘటన వేంపల్లెలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. వేంపల్లెకు చెందిన రామ చంద్రారెడ్డి అనే రైతు బ్యాంకులో బంగారు పెట్టి రుణాన్ని తీసుకున్నారు. ఈ రుణం చెల్లించేందుకు డబ్బులు తీసుకొని సోమవారం బ్యాంకుకు వెళ్లారు. బ్యాంకులో డబ్బులు కట్టిన తర్వాత మిగిలిన రూ 30 వేలు డబ్బులను స్కూటీలో ఉన్న సంచిలో పెట్టుకొని సాయిబాబా గుడి వద్దకు వెళ్లినట్లు బాధితుడు చెప్పారు. గుడి వద్ద స్కూటీ పెట్టి సమీపంలోని దుకాణం వద్దకు వెళ్లి పెరుగు ప్యాకెట్ తీసుకొని వచ్చే లోగానే గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీని తెరిచి అందులో ఉన్న రూ 30 వేల డబ్బులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధితుడు చెప్పారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాదితుడు రామచంద్రారెడ్డి వెల్లడించారు. డబ్బులతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును కూడ దొంగలించినట్లు తెలిపారు.

దేశభక్తిని ఇనుమడింప జేద్దాం

విశాలాంధ్ర-రామసముద్రం: దేశభక్తి ఇనుమడింప చేద్దాం అని రామసముద్రం తహసిల్దార్ నిర్మలా దేవి ఎంఈఓ హేమలత మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ మండల కార్యాలయం పరిపాలన అధికారి రమణ స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత పిలుపునిచ్చారు మంగళవారం విద్యార్థులతో పురవీధులలో పెద్ద ఎత్తున త్రివర్ణ పతాకంతో ఊరేగింపుగా వెళ్లారు ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ ఆవశ్యకతను వివరించారు మానవహారంతో దేశభక్తిని చాటారు అంతా ముక్తకంఠంతో ప్రమాణం చేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి:ఏఐటియూసి

విశాలాంధ్ర-మదనపల్లి : ఇసుక అక్రమ రవాణా అరికట్టి, ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా పంపిణీ చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీం భాష ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ, సలీం భాష మాట్లాడుతూ బి. కొత్తకోట మండలంలో ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక లేక నిర్మాణ పనులు జరగక, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో యదేచ్చగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని, అక్రమ రవాణాను అరికట్టి ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు వేణు, గోపాల్ రెడ్డి, తాపీ మేస్త్రీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజులు, బాలకృష్ణ, మురళి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక వైయస్సార్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ పై ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించారని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ నాగేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదే సమయంలో నషా ముక్త్ భారత్ అభియాన్ లో ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి మల్లీశ్వరమ్మ మాదకద్ర వ్యాలకు సంబంధించిన స్లోగన్స్ చెబుతూ విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ జువాలజీ లెక్చరర్, వినోద్ కుమార్ కామర్స్ లెక్చర్, ఆర్ తేజేంద్ర పిడి విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

హౌసింగ్ అక్రమాలను రుజువు చేయగలరా

ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి వైసీపీ నేతల సవాల్

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో హౌసింగ్ అవినీతి, అక్రమాలపై రుజువు చేయగలరా అంటూ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి వైసీపీ నేతలు సవాల్ విసిరారు. పులివెందుల పట్టణంలో మంగళవారం రామగోపాల్‌రెడ్డి వ్యాఖ్యాలకు వారు కౌంటరు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల హౌసింగ్‌లో అవినీతి జరిగింది అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కేవలం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నమో లేక వారి అవగాహన రాహిత్యంతో చేసిన ఆరోపణలతో నివేదికలతో నేడు వేలాది మంది పేదలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తోందన్నారు. గతం లో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు నుంచి మొన్నటి వరకు పులివెందులలో మంజూరు అయిన టిడ్కో గృహాల పై ఎంక్వైరీ వేయమని అడుగుతున్నామని. ఆ లెక్క లు అన్నీ తేలితే తెలుస్తుంది ఎవ్వరు పేద ప్రజల ముసుగు లో కొన్ని వందల గృహాలు అద్దెగోలుగా బినామీ ల పేర్లతో ఇప్పటికీ అద్దె వసూలు చేస్తున్నారు అనేది అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ హఫీజ్, నూర్ బాషా మాజీ ఛైర్మన్ రసూల్, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు ఖాదర్ భాష, దానియల్, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

యర్రగుంట్ల పరిసరాల్లో జూదం !

– ఆ త్రిమూర్తులే నిర్వాహకులు

– కట్టడికై పోలీసులకు వినతి

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పరిసరాల్లో జూదం విచ్చల విడిగా కొన సాగుతు న్నట్లు సమాచారం. ఇక్కడ పనిచేసిన పోలీసు అధికారి బదిలీ కావడం, తాజాగా మరో అధికారి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యం లో జూదాల నిర్వాహణకు తాత్కాలికంగా విరామం ప్రకటించిన నిర్వాహకుల్లో ఇటీవల ఓ బృందం తిరిగి ప్రారంభించినట్లు సమాచారం. స్థానికంగా ఓ వ్యక్తి మండలంలోని రెండు గ్రామాలకు చెందిన మరో ఇరువు రు బృందంగా ఏర్పడి ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిసింది. సదరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రధాన భాగస్వామి కాగా మరో ఇరువురికి కలిపి ఓ మేర భాగ స్వామ్యం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. నిర్వాహకులు ఓ ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన సానుభూతిపరులు కావడం గమనార్హం. వీరు కొంతమంది జూదరులను సమీకరించి ఓ చోటికి చేరుస్తారు. అనంతరం స్థానిక కడప రోడ్డు శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసుకున్న వసతి గృహంలో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం. మధ్యాహ్న సమ యంలో ఈ తంతు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అడ పాదడపా రాత్రి వేళల్లో కూడా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు ప్రారంభించిన నూతన సీఐ నరేష్‌బాబు వ్యూహాత్మకంగా వ్యవహరించి ఇక్కడ కొనసాగుతున్న పేకాట జూదాలను నియంత్రించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

బద్రినాథ్‌కు తులసిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర–వేంపల్లె: వేంపల్లెలో కాం గ్రెస్ కార్యకర్త బద్రినాథ్‌ను మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పరా మర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన బద్రినాథ్ తిరుపతిలో ఓ ఆసుపత్రిలో వైద్యచికిత్స లు పొందారు. ఆరోగ్యం కాస్త కుదుటపడటం తో బద్రి ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు న్నారు. ఈ నేపథ్యంలో తులసిరెడ్డితో పాటు అమర్, నాగరాజు, ఉత్తన్నలు బద్రి ఇంటికి వెళ్లి పరామ ర్శించారు. ఆరోగ్యక్షే మ సచారాన్ని తెలుసుకున్నారు. బద్రి ఆరోగ్యం కోసం కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర – రాజంపేట: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్ర మంలో భాగంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీని మంగళ వారం రాజంపేట తహ సిల్దార్ మహబూబ్ చాంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ ర్యాలీకి మం డల విద్యాశాఖ అధికారులు రఘునాథరాజు ,సుబ్బరాయు డులతో పాటు ఆర్ఐ రాజేష్, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ తహసిల్దారు లవన్ కుమార్ ,వీఆర్వోలు, వీఆర్ఏలు, విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీకి హాజరయ్యారు. రాజంపేట కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద తహసిల్దార్ మహబూబ్ చాంద్ ఈ ర్యాలీని ప్రారంభించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రాధాన్యతను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులు చేశారు. చివరగా పాత బస్టాండ్ కూడలి లో జాతీయ జెండాలు చేబూని దేశ భక్తి ప్రతిజ్ఞ చేశారు.

17న ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని

ఘనంగా నిర్వహించండి

రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి

– మండల నూతన కార్యవర్గం ఎంపిక

– మండల అధ్యక్షుడిగా తిరుపాల్ నాయక్

విశాలాంధ్ర–సుండుపల్లె: రాష్ట్రవ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే సంఘం పాత్రికేయుల హక్కుల సాధనలో ముందుంటుందని, ఈనెల 17న ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పి రామ సుబ్బారెడ్డి పేర్కొన్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం మండల కేంద్రంలోని తాసిల్దార్ సభా భవనంలో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే మండల కార్యవర్గ నూతన కమిటీని సభ్యుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా నియమిం చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రియాశీలకంగా పనిచేసి ఏపీయూడబ్ల్యూజే సంఘానికి మంచి పేరు తేవాలన్నారు, పాత్రికేయుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉండాలన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు కలిసి పాత్రికేయుల సమస్యలపై వివరించడంతో అధికారంలోకి వచ్చిన వెంటనే పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి హామీ మేరకు జరుగుతున్నాయని ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం 1250 తో హెల్త్ కార్డును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డు చాలా ఉపయో గంగా ఉంటుందని ఎవరికైనా అనారోగ్యంతో ఉంటున్న కుటుంబ సభ్యులకు రెండు లక్షలు రూపాయలు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు,అర్హులైన పాత్రికేయులందరికీ మూడు సెంట్లు నివాస స్థలం, పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు,గత ప్రభుత్వ జీవోను రద్దుచేసి పాత పద్ధతులను పునరుద్దిస్తాం అనడం శుభపరిణామమే అన్నారు, అలాగే ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని అన్నారు, ఆవిర్భవ దినోత్సవం రోజున పేదలకు అన్నదానం, ఆసుపత్రులలో రోగులకు బ్రెడ్లు,పండ్లు,వంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలన్నారు,అనంతరం ఏపీయూడబ్ల్యూజే అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గౌనుపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పాత్రికేయుల సంక్షేమమే లక్ష్యంగా సంఘం పనిచేసి రాష్ట్రంలో ఉత్తమ స్థానంలో ఉందని తెలియజేశారు గత ప్రభుత్వంలో పాత్రికేయులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎంతోమంది పాత్రికేయులపై దాడులు జరిగిన దానిపై ఏనాడు ప్రభుత్వం నోరు మెదపలేదన్నారు జర్నలిస్టుల అక్రిడేషన్ ల విషయంలో చిన్న పత్రికలు పెద్ద పత్రికలు తేడా లేకుండా అక్రిడేషన్ల నిలిపివేసా రన్నారు, అనంతరం ఏపీయూడబ్ల్యూజే మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా తిరుపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా నారా యణ రాజు, గౌరవ అధ్యక్షుడిగా రెడ్డి శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా షేక్ సలీం, యూసుఫ్, సహాయ కార్యదర్శులుగా సిగా రెడ్డిశేఖర్, వెంకటేష్, కార్యనిర్వాహణాధిక ారిగా అభిషేక్, మిగిలిన పాత్రికేయుల ను కార్యవర్గ సభ్యులుగా నియమించారు, విలువలతో కూడిన వార్తలు రాసి ప్రజాదరణ పొందాలని కోరారు. ప్రజా సమస్యల పై శ్రద్ధచూపి వార్తలు రాస్తే సమాజంలో గుర్తింపు వస్తుందని తెలియజేశారు. పాత్రికేయుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే ప్రత్యేక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి, ఉమ్మడి జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గౌనిపల్లి శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షుడు విశ్వనాథ్ నాయక్, శ్రీనాథ్ రెడ్డి, ఏపీడబ్ల్యూజే నాయకులు శ్రీనాథ్ రెడ్డి,సుబ్బారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి పల్లం చందు,గౌరవ అధ్యక్షులు తాతయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ దర్బార్ భాష పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రము పరిధిలో స్థానిక బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బ్రహ్మం గారిమఠం వైద్య అధికారులు విద్యార్థులకు వైద్య పరీక్షలలో ప్రస్తుతం సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మన పరిసర ప్రాంతాల ను శుభ్రంగా ఉంచుకోవాలని భోజనం సమయంలో చేతులు శుభ్రత పరుచుకొని భోజ నం చేయాలని అలా చేస్తే వ్యాధులకు దూరంగా ఉంటారని, కీటకాలు జనీత వ్యాధిలు డెంగు డెంగు మలేరియా ఫైలేరియా చికెన్ గునియా మెదడు వాపు వ్యాధులపై అలాగే కుష్టు వ్యాధి టీబి మొదల గు వ్యాధులపై విద్యార్థులకు అవగాహనను కల్పించి వారికి రక్త పరీక్షలు చేపట్టారు అనంతరం పిల్లలకి హిమోగ్లోబిన్ పరీక్షలు చేపట్టారు ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని కోరు కుంటున్నామని వైరల్ ఫీవర్ వంటి చాపకుండా జ్వరంగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని అక్కడ అన్ని పరీక్షలు చేయిం చుకొని తగిన మందులను వాడే విధం గా చూడాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులకు కూడా వైద్య పరీక్షలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ప పాఠశాల ప్రిన్సిపాల్, పద్మనాభ మూర్తి, వైద్య అధికారులు పుష్పరాజ్, ల్యాబ్ టెక్నికల్ అధికారి రమణ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు, వెంకటేశ్వర్లు ఏఎన్ఎంలు, జోష్న, సిహెచ్ఓ ప్రియాంక ఆశా కార్యకర్తలు సుశీలమ్మ రంగ నాయకులమ్మ మల్లేశ్వరి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాసంప్రోక్షణకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర–పులివెందుల: పట్టణ పరిధి లోని కొత్త ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయం మహా సంప్రోక్షణ వార్షికోత్సవాలు సర్వం సిద్ధం చేశారు. అమ్మవారి ఆలయం నిర్మించి 12సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భం గా ఈ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తూగుట్ల రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రారంభం సందర్భంగా బుధవారం గణపతిపూజ, స్వస్తి వాచకం, కలశస్థాపన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ హోమాలు జరుగుతాయని తెలిపారు. శుక్రవారం బ్రహ్మముహూర్తం లో శ్రీచక్ర యంత్ర ప్రతిష్ఠ రపానప్రతిష్ఠ, దుర్గా లలితాహోలు 108 రకాల వివిధ పుష్పాఫల సుగంధద్రవ్యాల పట్టు వస్త్ర వాయన సహిత మహాపూర్ణాహుతి పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆయన వెల్లడిం చారు.శుక్రవారం అమ్మవారి గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.

వైవీయూ బీటెక్ ఆరో సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

విశాలాంధ్ర–కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొద్దుటూ రు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఆరో సెమిస్టర్ పరీక్ష ఫలితా లను వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ కె కృష్ణారెడ్డి, కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరామ రెడ్డితో కలిసి విడుదల చేశారు. వైవియూలోని తన చాంబర్లో ఫలితాల విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ (86.36శాతం), కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (100 శాతం), ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (88.89శాతం),, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (100 శాతం), మెకానికల్ ఇంజనీరింగ్ (75శాతం) ఫలితాలు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా విభాగాన్ని అభినందించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో వైవియు ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ రమణయ్య పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

భారీగా నగదు స్వాధీనం

విశాలాంధ్ర–ముద్దనూరు : యస్ .పి ఆదేశా ల మేరకు కొండాపురం సి.ఐ మహమ్మద్, యస్.ఐ విద్యాసాగర్ వారి బృందంతో మండల పరిధిలోని యా మవరం గ్రామంలో మంగతాయ్ ఆడుతన్న 16 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రెండు కార్లు, మూడు ద్విచక్ర వాహనములు, 2,25,380 రూ . నగదు, 13 సెల్ఫోనులు స్వాధీనం పరచుకొని ముద్దనూరు పోలీసు స్టేషన్ లో అప్పగించారు. ఈ దాడులపై యస్. ఐ మైనుద్దిన్ కేసు నమోదు చేశామని తెలిపారు.

లింగాల ఎంపీడీవోగా లోకేష్

విశాలాంధ్ర–లింగాల: లింగాల ఎంపీడీవో గా లోకేష్‌కు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు బుధవారం బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. ఇది వరకు ఎంపీడీవో తేజోస్న బాధ్యతలు నిర్వహించా రు. ఎన్నికల బదిలీలో వచ్చిన ఆమె ఇటీవ ల అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు దీంతో ఏవోగా పనిచేస్తున్న లోకేష్‌కు ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేశారు.

ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేలా..

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన హర్ ఘర్ తిరంగా బ్యానర్ పై రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడటం మనందరి భాధ్యతని, ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో ఈనెల 9 నుండి 15 వరకు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. ఇందులో భాగంగా స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వాములై దేశ సమగ్రతను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమములో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

హర్ ఘర్ తిరంగాపై విద్యార్థులు ర్యాలీ

విశాలాంధ్ర-పెద్దమండ్యం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు జాతీయ జెండాను ఇంటిపై న వేగురవేయాలని కార్యక్రమంలో భాగంగా మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పెద్దమండెం మండలంలోని కలిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి మువ్వన్నెల జెండా రెపరెపలాడుతూ ఊరేగింపు నిర్వహించారు,ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా ప్రాముఖ్యతను దేశ సమైక్యత, క్రమశిక్షణను, భావిభారత పౌరులుగా విద్యార్థులు జాతీయ సమైక్యతను ఆవశ్యకత తెలియజేస్తూ మండల అభివృద్ధి అధికారి శ్రీధర్, మరియు మండల విద్యాశాఖ అధికారి 2రామకృష్ణ ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర, కలిచర్ల ఉర్దూ మరియు తెలుగు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కదిరుల్లా మరియు సోమశేఖర్ గారు ప్రసంగించారు,అనంతరం విద్యార్థి స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతలపై వివిధ రకాల పోటీలు వ్యాసరచన వక్తృత్వ మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఆతరువాత కళాశాల విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఈ ఓ ఆర్ డి జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు జగన్, రెడ్డి మొహ్మద్, మాజీ సర్పంచ్, విజయకుమార్, సి ఆర్ పి లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు



విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలంలో మంగళ వారం రెండ వ రోజు రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నందు ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మధ్యాహ్నం 2.00 వరకు ట్రైనింగ్ జరిపి తర్వాత మట్లి గ్రామ పంచాయతీ ఎస్‌డబ్ల్యుపిసిని పరిశీలించడమైనది. అలాగే క్లాప్ మిత్రను అడిగి వాన పాములు ద్వారా వర్మీ ఎరువు ఏ విధంగా అడిగి తెలుసుకోవడమైంది. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ విసిట్ నందు సర్పంచ్ లు నాగార్జున ఆచారి గోపి రెడ్డి మరియు ఎంపీడీఓ మల్లీశ్వరి, ఈఓపీఆర్‌డి, రామచంద్రా రెడ్డి పంచాయతీ కార్య దర్శులు,వరప్రసాద్ చంద్రుడు డిజిటల్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు కలిసి మొక్కలు నాటడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఈఓపీఆర్‌డి, సర్పంచ్‌లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్స్ నియామకాల కౌన్సిలింగ్ ప్రశాంతం

రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు

విశాలాంధ్ర -కడప : వైద్య మరియు ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో మంగళవారం నాడు ఆ శాఖ కార్యాలయంలో నిర్వహించిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ 5వ విడత నియామకాల కౌన్సిలింగ్ ప్రశాంతంగా సాగింది. 5వ విడత కౌన్సెలింగ్ సంబంధించి ఆ శాఖ సిబ్బంది పక్కాగా నియామకాలను చేపట్టారు.ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసులు అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను స్వయాన పరిశీలించారు. స్వయాన రీజనల్ డైరెక్టర్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం గమనార్హం. కాగా మొదటి రోజు 50 మందికి గాను కౌన్సిలింగ్ 34 మంది హాజర య్యారు. అనంతరం ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ 2వ రోజు బుధవారం కూడా జరగనుంది. ఈ సం దర్భంగా రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడు తూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఐదవ విడత కౌన్సెలింగ్ నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కౌన్సెలింగ్ రీజనల్ కొత్తగా ఏర్పాటైన పులివెందుల, మదనపల్లి, ఆదోని మెడికల్ కాలేజ్ లలో నియమించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీసు సూపరిండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వై. అతావుల్లా వి.సి. బతనయ్య, రవికుమార్, ఏఎస్ఓ కరుణాకర్,ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఈనెల 15వ తేదీన హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యా శాఖ అధికారి చక్రి నాయక్ తెలిపారు. మంగళ వారం లక్కిరెడ్డిపల్లి లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే స్థానిక మూడు రోజుల కూడలి నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సంపూర్ణ అభియాన్, ఆకాంక్షాత్మక బ్లాక్ ప్రోగ్రాం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలి అన్నారు. భారత జాతీయ జెండాతో ప్రతి ఒక్కరు సెల్ఫీ దిగాలన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి ఆత్మ ధైర్యాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, ఏవో గురు ప్రసాద్, బ్లాక్ కోఆర్డినేటర్ వెంకట రామిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వెంకటరామ రాజు, ఏపిఎం నిరంజన్, వ్యవసాయ అధికారి రమేష్ బాబు రావు, డాక్టర్లు సిద్దయ్య, నజియా బేగం, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

.. పోలీసుల దాడులు

(మొదటి పేజీ తరువాయి) తాలూకా సిఐ శేఖర్ లు వెల్లడించారు. డిఎస్పి మాట్లాడుతూ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో ఉందని, అందుకనుగుణంగా పోలీసు శాఖ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మదనపల్లి మండలం కొళ్లబైలు పంచాయతీ సమీపంలోని చెట్ల పొదల్లో గంజాయి బ్యాచ్ ఉన్నట్లు సమాచారం రావడంతో తాలూకా సిఐ శేఖర్ సిబ్బందితో దాడులు చేసి గంజాయి సేవిస్తున్న 12 మందిని మదనపల్లి తహసిల్దార్ ఖాజాబీ సమక్షంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి రెండు కిలోల గంజాయి, వాటిని ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ లో రాయచోటి మండలం, కోన ప్రాంతానికి చెందిన మౌలా అనే వ్యక్తి నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్లు గంజాయి సేవిస్తున్న యువకులు వెల్లడించినట్లు డిఎస్పి తెలిపారు. ఈ కేసులో మదనపల్లె పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన యువకులు పట్టుబడడం గమనార్హం. పట్టుబడ్డవారిలో గణేష్, బాలాజీ, సునీల్ కుమార్, కిషోర్ కుమార్, కళ్యాణ్, శివశంకర్, శ్రీనివాసులు, జగదీష్, వెంకటేష్, నిరంజన్, విష్ణు, బాబా ఫక్రుద్దీన్ లు ఉన్నారు. వీరందరూ కేవలం పాతికేళ్లలోపు వయసు వారు కావడమే విచారకరం.

సంతృప్తికర పాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజలు మెచ్చే విధంగా సంతృప్తికరమైన పరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైసూరు వారిపల్లి పంచాయతీ రాష్ట్రానికే ఆదర్శం కావాలన్నారు.ఒక మారుమూల గ్రామానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రావడం ప్రభుత్వ దార్శనికతకు, జవాబుదారితనానికి నిదర్శనమన్నారు. పారిశ్రామిక రంగంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ను తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూటమి కార్యకర్తల,నాయకుల పాత్ర కీలకం అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చ డానికి కృషి చేస్తున్నామ న్నారు. ఈ నెల 21బుధవా రం మైసూరు వారిపల్లి గ్రామ సభకు విచ్చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ముక్కా వరలక్ష్మి, సర్పంచి కారుమంచి సంయుక్త,కట్టా గుండయ్యానాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఆర్డబ్ల్యుఎస్ డిఇఇ ఎం మహేశ్వర, పంచాయ తీరాజ్ డిఇఇ తిప్పన బాల నరసింహులు,ఎంఇఓ-2 సుందరబాబు, ఏఓ సుధాకర్,రాయలసీమ జోనల్ కన్వీనర్ జోగినేని మణి,వరకూటి నాగరాజా, బొక్కసం చలపతి,ఎండిఓ జాషువా, ఇఓ పిఆర్డి సిహెచ్ నాగార్జున రావు, ఎన్ఫోర్స్మెంట్ డిటి ఇన్చార్జి తహశీల్దారు రెడ్డి ప్రసాద్, ఆర్ఐ రాజశేఖర్, విఆర్ఓ శంకరయ్య, విఆర్ఏ బత్తిన సుబ్రమణ్యం,కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేలకొంగిన కరెంట్ స్తంభం

విశాలాంధ్ర - ముద్దనూరు : ముద్దనూరు లో వివేక వర్ధిని జూనియర్ కళాశాల వద్ద ఒక కరెంట్ స్తంభం నెలకొంగింది , కానీ ఆ సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఆ రోడ్ లో స్థానికులు ఉదయం సాయంత్రం వాకింగ్ వెళుతూ ఉంటారు , ఆ సమీపాన పొలాలు ఉండడమంతో నిత్యం ఎవరోఒకరు తిరుగుతూ ఉంటారు. కావున కరెంట్ స్తంబం తొందరగా పూడ్చాలని స్థానికులు తెలిపారు , ఏ.ఈ విషయం తెలుపగా వెంటనే కరెంటు ఆఫ్ చేయించి స్తంభానికి మరమ్మతులు చేస్తామని తెలిపారు.

నేడు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల సమావేశం

విశాలాంధ్ర -ఖాజీపేట : ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పరిధిలోని తమ ఖాతాదారులతో బుధవారం ఆత్మీయ అభినందన సమావేశం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజరు అభయ్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు ప్రారంభ సమయానికి ఖాతాదారులు బ్యాంకు వద్దకు చేరుకొని సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఖాతాదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం తో పాటు వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు.

.. ఉచిత ఇసుక

(మొదటి పేజీ తరువాయి) అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఇసుక కొరతతో తాపీ మేస్త్రి కూలీలు పనులు లేక ఇబ్బంది పడుతున్నారని కూలీలు వాపోతున్నారు. ఇసుక అందక పోవడంతో సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక కొనడానికి భయపడుతున్నారని పలువురు బిల్డర్స్ వాపోతున్నారు. కాంట్రాక్టర్స్ ఇసుక దొరకక రోడ్లు కాలువ నిర్మాణ పనులు వాయిదా వేస్తున్నారు. సామాన్య ప్రజలు ఇసుక కొనలేక చిన్న చిన్న నిర్మాణాలు చేపట్టలేక పనులు మధ్యలోనే ఆపేశారని ఆరోపణలు లేకపోలేదు. కాంట్రాక్టర్లు టెండర్లల్లో ఇచ్చిన రేటు కంటే ఇసుక అధిక ధర ఉండడంతో పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక విధానం ప్రజలకు భారంగా మారిందని అభిప్రాయపడుతున్నారు.

..రెవిన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి) పరిగణలోకి తీసుకొని రెవెన్యూ సదస్సులను పటిష్టంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూమి సమస్యల పరిష్కారానికి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై శాసనసభ్యులు, వివిధ పార్టీ ప్రతినిధులు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, రైల్వేకోడూరు, రాజంపేట ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో దద్దరిల్లిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దద్దరిల్లింది తొలుత స్థానిక మండల పరిషత్ కార్యాలయము నుండి పట్టణ పురవీధులలో గూండా భారీ ర్యాలీ నిర్వహిస్తు నాలుగు రోడ్ల కూడలిన్ వద్ద ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మేధావులు,ప్రముఖులు, వివిధ విద్యా శాఖ అధికారులు భారీగా చేరుకొని తివర్ణ పతాకాన్ని చేతభును కొని ప్రతి విద్యార్థి చేతులో జాతీయ జెండాను పట్టుకొనిజై బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. భారతదేశ స్వాతంత్రాన్ని అలనాటి నాయకుల స్మృతులను ప్రజలకు వివరిస్తూ జాతీయ జెండా పతాక ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. ఈ ర్యాలీగుండా స్థానిక తాహాసిల్దార్ భీమేశ్వర్ రాజు,పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పీలేరు ఎస్సై బాలకృష్ణ ఏఎస్ఐలు పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సిబ్బంది వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు భారీ ర్యాలీలో పాల్గొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీమ్ కోర్ట్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్

విశాలాంధ్ర-పీలేరు :పీలేరులో మాలలు పెద్ద ఎత్తున దళితులకు రిజర్వేషన్ ఎత్తి వేసే కుట్రలో భాగంగా సుప్రీంకోర్టు ద్వారా ఆగస్టు 1న వచ్చిన ఎస్సీ వర్గీకరణ పై తీర్పును నిరసిస్తూ స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు గంటకు పైగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు అని నినాదాలు పలికారు అనంతరం స్థానిక ఎమ్మార్వో భీమేశ్వరరావు కు వినతి పత్రం సమర్పించగా ప్రభుత్వానికి తెలియచేస్తామని సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ద్వారా వచ్చిన తీర్పు కేవలం రాజ్యాంగ విరుద్ధమని ఎన్నో దశాబ్దాల నుండి రిజర్వేషన్ ఎత్తివేసే కుట్రలో భాగమే సుప్రీమ్ కోర్ట్ తీర్పు ఈ తీర్పు ద్వారా క్రిమిలేయర్ అంటూ రిజర్వేషన్ ఎత్తివేసే ఆలోచన మానుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రయత్నం చేసినప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల దళితులు పెద్ద ఎత్తున చేసిన పోరాటం కంటే రానున్న రోజుల్లో లక్షలాది మందితో తీర్పునకు వ్యతిరేకంగా పోరాటాలు మొదలవుతాయని ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ అంశంతో పాటు క్రిమిలేయర్ అనే అంశాలను పక్కన పెట్టి తీర్పును పునః పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘాల నాయకులు తుమ్మల ధరణ్ కుమార్, నగరిమడుగు సుభాష్, జెట్టి మల్లికార్జున, బద్దె భానుప్రకాష్, గుండ్లూరు సదశివా, గుండ్లూరు రాజేశ్వరి, రెడ్డి రాణి, గుర్రం లోకనాథం,దప్పేపల్లి ఆనంద్,గుండ్లూరు నాగేంద్ర,బెల్లం పుర్ షోత్తం, బొప్పసముద్రం దామోదరం,తుమ్మల రవి కుమార్, పాలేటి,చలపతి, బొప్పసముద్రం వెంకటరమణ,చీనేపల్లి శ్రీనివాసులు,తుమ్మల రవి చంద్ర,బొప్పసముద్రం రాఘవ, దుబ్బా వెంకటరమణ,ద్వారక తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం డీలర్ల సేవలను గుర్తించాలి

విశాలాంధ్ర- పీలేరు : గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో(2014-19) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణ డీలర్లకు రాష్ట్రవ్యాప్తంగా వారి సేవలను గుర్తించి ఎంపిక చేసిన డీలర్లను ఆయా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు సమక్షంలో అవార్డులు అందజేసి, రెండు వేల రూపాయలు నగదు పారితోషికం ఇచ్చి, సన్మానం చేయనున్నట్లు ప్రకటించడం జరిగిందని పీలేరు మండలం చౌక ధరల దుకాణం డీలర్ల సంఘ కార్యదర్శి పసుపులేటి వెంకటరమణ మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 365 మంది డీలర్లను ఎంపిక చేసి అందులో పీలేరు మండలంలో సుమారు 58 మందికి గాను 14 మంది డీలర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.వారికి ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రం శ్రీ నాగయ్య కళాక్షేత్రంలో అవార్డులు, నగదు బహుమతులు అందజేసి, సన్మానం చేయనున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. అయితే అప్పట్లో ఎన్నికలు రావడంతో ఆ కార్యక్రమం ఆగిపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఆశించదగ్గ విషయమని, తమ ఆశలు చిగురించాయని, కూటమి ప్రభుత్వం వెంటనే డీలర్ల సేవలను గుర్తించి ఈ కార్యక్రమం అమలు చేయాలని పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ని, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదేండ్ల మనోహర్ ను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కోరారు.

సంజీవరాయుడుకి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండరామాలయానికి ఎదురుగా ఉన్న సంజీవరాయుడుకి టీటీడీ అధికారులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. వారు స్వామివారికి పట్టువస్త్రాలు, గజమాలతో సత్కరించారు. అనంతరం అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని సుందరంగా అలంకరించి దర్శనార్థం భక్తులకు అనుమతిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ :పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా మంగళవారం 100 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ గాంధీ విగ్రహం దగ్గర నుండి పాత పోలీస్ లైన్,ఆర్ఎస్ రోడ్, పాత బస్టాండ్, మెయిన్ రోడ్డు, శివాలయం అమ్మవారి శాల మీదగా బంద్రాల వీధి గుండా తిరిగి గాంధీ విగ్రహం దగ్గర వరకు నువ్వు వెన్నెల జెండాల చేతబట్టి వంద అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేయాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడుఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్ ఘర్ తిరంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. దేశం కోసం అనేకమంది బలిదానం అయినారని వారందరిని స్మరించుకుంటూ మనందరం కూడా మన ఇంటి పైన జాతీయ జెండాను ఎగరేసి దానిని సెల్ఫీ తీసుకొని సోషల్ మీడియా మాధ్యమంలో పెట్టాలని ప్రతి ఒక్కరు కూడా జాతీయ జెండా పట్ల గౌరవాన్ని విశ్వాసాన్ని ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓ బి సి మోర్చ రాష్ట్ర అధికా ర ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు గుణ వర్మ,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ పాపయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. సూర్యచంద్ర, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్,బిజెపి నాయకులు హిమగిరి యాదవ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి రమణ,జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, లయన్స్ క్లబ్ నాయకులు షేక్ అబ్దుల్లా, ఏ. వెంకటసుబ్బయ్య నాయుడు, సంగరాజు నరసింహరాజు, శ్రీనివాస్ నాయుడు, హర్షవర్ధన్,చంద్ర, సూరి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మానవజాతికి మణిహారం ఆడబిడ్డ-డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు : ఆడబిడ్డ జన్మించేది సంపూర్ణంగా జీవించ డానికే అని కావున ఆడబిడ్డ విద్య పట్ల, ఆహారం పట్ల, ఆరోగ్యం పట్ల, వివక్ష వద్దని అడా,మగ ఇద్దరూ సమానమని తలుపుల పి హెచ్ సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి పుర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం పీలేరు పట్టణ బోడుమల్లవారి పల్లి గ్రామంలో డాక్టర్ రమేష్ రెడ్డి అధ్యక్షతన ఆడబిడ్డల రక్షణ - అందరి బాధ్యత అంశముపై వారి సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు.నేడు ఆడబిడ్డ వద్దనుకునే వారు గర్భధారణ సమయంలో స్కాన్ సెంటర్లకు వెళ్లి లింగ నిర్ధారణ చేసుకొని, తద్వారా ఆడశిశువు అని తెలుసుకొని వెంటనే గర్భస్రావం చేయించుకొనుట వలన ఆడబిడ్డల శాతం ,మగ పిల్లల కంటే తగ్గడం వల్ల సమాజంలో తీవ్ర అసమానతలు ఏర్పడి, సమాజాభివృద్ధి కుంటుపడుతుందని,కావున ప్రతి ఒక్కరూ కుటుంబ శ్రేయస్సు, సమాజ శ్రేయస్సు,మరియు దేశ భవిష్యత్తు దృశ్య ఏ బిడ్డ అయినా ఒకటేననే అవగాహన కలిగి, ఆడపిల్లను రక్షించి మానవ జాతి మనుగడకు చేయుతనిదాం, ఇది అందరి బాధ్యత అని, లేనిచో బాద్యులైన వారిపై చట్టపర శిక్షలకు భాద్యులౌతారని డాక్టర్ రమేష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,ఏ యన్ యం.రేణుక,సి హెచ్ ఓ రాజేశ్వరి,వెంకతరర్ణం,నాగసుధఆశా కార్యకర్తలు,గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

కబ్జా పరులనుండి బండ్ల బాటను కాపాడండి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పరిధిలోని పొట్లం పల్లె గ్రామ పంచాయతీకి చెందిన పుట్లం పల్లె గ్రామ పొలం సర్వే నంబర్ 1 2 3/10 సర్వే నంబర్ లో చాలా సంవత్సరాల ముందు ప్లాట్ వేసి విక్రయించారని ఆ ప్లాట్లలోకి మేము వెళ్లేందుకు అప్పటి బండ్ల బాట పుట్లం పల్లె పొలం లోని సర్వేనెంబర్ 2/ 2 లోని బండ్ల బాటను ఆక్రమించుకోవడంతో మేము మా ప్లాట్ లలోకి వెళ్లేందుకు వీలు లేకుండా పోయిందని వినియోగదారులు వర లక్ష్మి, రంగారెడ్డి, సాదక్ భాషా, జయరామిరెడ్డి,లు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎమ్మార్వో శివ రామిరెడ్డి ఉన్న సమయంలో ఇలానే గుణాదులు వేశారని అప్పటి ఎమ్మార్వో వారి వద్ద ఇటువంటి డాక్యుమెంట్స్ లేనందున వాటిని తొలగించారని వాపోయారు. మళ్లీ ఎమ్మార్వో మారడంతో ఎవరు లేని సమయంలో ఆదివారం చుట్టూ కంచ వేశారని తెలిపారు. ఈ ఆక్రమణపై సోమవారం జిల్లా అధికారులను కడప కలెక్టరేట్ కార్పొరేషన్ కార్యాలయంలో అర్జీలు సమర్పించామని తెలిపా. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.

30 ఏళ్ల చరిత్రను తిరగరాసిన మందకృష్ణ మాదిగ

ఎస్సీ రిజర్వేషన్ విజయోత్సవ ర్యాలీలో పీలేరు ఎంఆర్పిఎస్ శ్రేణులు

విశాలాంధ్ర- పీలేరు :30 యేళ్ళ ఎస్సీ వర్గీకరణ కళను ఢిల్లీ గడ్డపై సాధించి నేడు తెలుగు గడ్డపై అడుగు పెట్టబోతున్న మహా జననేత మాదిగల ఆరాధ్య దైవం, వర్గీకరణ విజయసారధి,మంద కృష్ణ మాదిగ కు స్వాగతం పలకడానికి మరియు వర్గీకరణ వ్యతిరేకుల గుండెలదిరేలా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో స్వాగతం పలకడానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహా రాష్ట్రాల నుండి వేలాదిమంది ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అను బంధ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొని డబ్బు దరు వులతో, చిందులతో, మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలికారు ఈ విజయోత్సవ ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి క్లాక్ టవర్ చౌరస్తా, పాట్ని ,రాష్ట్రపతి రోడ్డు, బైబిల్ హౌస్, ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహం, బషీరాబాద్ రోడ్డు, బషీరాబాద్ చౌరస్తా మీదుగాబాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నిర్వహించే భారీ ర్యాలీ- ప్రదర్శనలో పాల్గోనడానికి ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాలోని పీలేరు నియోజకవర్గం ఎంఆర్ పిఎస్, ఎంఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్చార్జులు ముల్లం గి రెడ్డప్ప అమరాల రమణ, ఎంఆర్పిఎస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, జిల్లా నాయకులు ముష్టూరి విశ్వనాథ ఆధ్వర్యంలో ఎం.ఆర్.పి.ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వీరితోపాటుకలకడ మండలం ఎం ఎస్ పి సీనియర్ నాయకులు ముదివేడు శ్రీనివాసులు, ఎం ఆర్ పి ఎస్ పీలేరు నియోజకవర్గ యువ సేన నాయకులు వంగళ్ల రాజేష్ , గండికోట రెడ్డి కుమార్, పీలేరు మండలం ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ గంటపార శరన్ కుమార్ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు ఈపూరి వెంకటరమణ, దండు వెంకటరమణ, గంటపార నాగరాజ, శివ, మాదిగ విద్యార్థి సమైక్య నాయకులు రాజశేఖర్, అన్నవరం, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు నాయకులు భాస్కర,కె.వి పల్లి మండలం ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ నల్లగట్ల ఆనంద్ ఎంఆర్పిఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు అమృతపురి నాగేశ్వరరావు, బేతపూరి వెంకటరమణ,వాల్మీకిపురం మండలం ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ గంతా బాలకృష్ణ, మాదిగ ఉద్యోగ సమాఖ్య నాయకులు సంగీతం రవీశ్వరయ్య, యువసేన నాయకులు శివశంకర్గుర్రం కొండ మండలం నాయకులు సాంబశివ, రెడ్డి ప్రతాప్వీరితోపాటు పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భూ సర్వేలపై దిశానిర్దేశం చేసిన జిల్లా అధికారి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని భూ సర్వేలపై అన్నమయ్య జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి టి జయరాజ్, రాజంపేట సర్వే ఇన్స్పెక్టర్ శ్రీరాం మోహన్ మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలోని సర్వేకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం మండల సర్వేయర్ తో, గ్రామ సర్వేయర్లతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.వచ్చే రెవిన్యూ సదస్సుల లోపు భూ సర్వే సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కరించుకోవాలన్నారు.సర్వే సమయంలో స్థానికుల నుండి రిమార్కు లేకుండా భాద్యతగా పని చేయాలన్నారు.మైసూరువారిపల్లిలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండల సర్వేయర్ కర్నాటి సుదర్శన్, గ్రామ సర్వయర్లు పాల్గొన్నారు.

ఎస్సార్1 నుంచి నీటిని చెరువులకు మళ్లింపు చేసిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ మరియు చుట్టూ ఉన్న పల్లెల్లో వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్న గ్రామాలు ఎన్నో. సకాలంలో వర్షాలు పడక బోర్లలో నీళ్లు ఇంకిపోవడం భూగర్భ జలాల అడుగంటడం చాలా ఇబ్బందులు పడి పైర్లే ఎండిపోతున్న తరుణంలో తాగడానికి కూడా నీళ్లు రావడంలేదని రైతులందరూ కలిసి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే స్పందించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో సంప్రదించి ఎస్ఆర్ 1 నుంచి మంగళవారం మైదుకూరు ఎర్ర చెరువుకు, లింగాలదిన్నె, చింతకుంట, శెట్టివారిపల్లె, చెరువులకు నీటిని వదిలి స్వయంగా ఉండి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు బాగుంటే అందరూ బాగుంటారు.నేను ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని రైతు కష్టాలు ఏంటో నాకు తెలుసు అన్నారు. నా నియోజకవర్గంలో ఏ రైతు కంట నీరు రాకుండా చూడడమే నాకు సంతృప్తినిస్తుంది అన్నారు. ప్రతి చెరువుకు నీటిని నింపే ప్రతి రైతు ఇంట

సిరులు పండేలాగా ప్రయత్నం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు తెలుగు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు ధనపాలజగన్, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ ఏపీ రవీంద్ర భూమిరెడ్డి పెంచల్. దండు వెంకటేష్. అన్ని గ్రామాల రైతు సంఘం నాయకులు రైతులు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య సేవలు అంధించడంలో భేష్-ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జిల్లా ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా స్వయంగా వార్డులోని రోగులతో ఎమ్మెల్యే వరద మాటామంతి కలుపుతూ వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదని అన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడం రోగుల పట్ల ఎంతో సహృదయంతో వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ఆసుపత్రి సూపర్నెంట్ వైద్యాధికారి ఆనంద్ బాబు, రేడియాలజిస్ట్ రామచంద్రయ్య, సిబ్బంది ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

ఫ్రీ హెూల్డ్ భూములపై సమగ్ర వివరాలివ్వాలి : నైదీయ దేవి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలో ఫ్రీ హెూల్డ్ రిజిస్ట్రేషన్ కు వచ్చిన డి కె టి భూముల వివరాలు సమగ్రంగా అంద చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియ దేవి అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని పొలిమేరుపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలోని జంగంపల్లె సమీపంలో డి కె టి భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా సుండుపల్లె తహసిల్దార్ దైవాదినం భూముల రికార్డులను సబ్ కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి భూమి వివరాలను రికార్డులలో,రైతుల వద్ద ఉన్న పట్టదార్ పాసుపుస్తకాలను పరిశీలించాలని సూచించారు భూముల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకోవాలని సత్వరమే వివరాలు అందచేయాలని తెలిపారు.

కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను కలిసిన మేడా విజయ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమయ్య జిల్లా రాయచోటి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధి కార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి బొకే ఇచ్చి సన్మానించారు. అనంతరం రాజంపేట నియోజకవర్గం లోని పలు సమస్యల పైన కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. సమస్యలు అన్నింటి పైన కలెక్టర్ సానుకూలంగా స్పందించి తొందర్లో నిర్ణయం తీసుకుం టానని తెలియజేశారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామ సర్పంచ్ జంబ సూర్యనారాయణ, నందలూరు మండల మాజీ మండల అధ్యక్షులు భువన బోయిన లక్ష్మీ నరసయ్య, టీ సుండుపల్లె మండల మైనార్టీ నాయకులు రాయవరం రఫీక్, లేబాక గ్రామ సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య, చింతకాయ పల్లి గ్రామ సర్పంచ్ చుక్క యానాది, చింతకాయ పల్లి ఎంపీటీసీ పెంచలయ్య, రాజంపేట తెలుగు యువత అధ్యక్షులు రాము యాదవ్, నందలూరు మండలం ఎల్లం రాజు పల్లి సుబ్బారెడ్డి , తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు సాతపల్లి వెంకటేష్, ఒంటిమిట్ట యువ నాయకులు తులసి దిలీప్ కుమార్,నందలూరు ఆడుపూరు గురుకుల పాఠశాల చైర్మన్ ఇరువూరి మురళి, చుక్కా కొండయ్య, కొమ్మూరు ఉపసర్పంచ్ పొత్తపి పుల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌లో దోపిడి దారుణం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్‌లో వాహణాల పార్కింగ్ టోకెన్ల మీద ధర లేకుండా వాహణదారులకు అసలు రుసుము ఎంతో తెలియకుండా ఇబ్బంది పెడుతున్నారు అని, మార్కెట్ బయట కూరగాయల మార్కెట్‌కు సంబంధం లేకుండా అక్కడ వాహణాలు నిలిపి ఉన్న డబ్బులు వసూలు చేస్తున్నారని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. అదేవిధంగా కొర్రపాడు రోడ్డులో జొన్న కంకులు అమ్ముకునే ట్రాక్టర్ల నుండి రుసుం వసూలు చేయడం సరికాదని అన్నారు. మార్కెట్‌లో వాహణదారుల పట్ల రుసుం వసూలు చేసే వ్యక్తులు ఈ రేటు విశయంపై ప్రశ్నిస్తే దురుసుగా మాట్లాడటం భావ్యం కాదని, కాంట్రాక్టర్‌పై తక్షణం మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలని, మార్కెట్‌కు దూరంగా రోడ్లమీద అమ్ముకుంటున్న చిరు వ్యాపారస్థులను వేధించడం తగదని వెంటనే కమీషనర్ తక్షణం జోక్యం చేసుకొని వారిని హెచ్చరించాలని అన్నారు.

సచివాలయం చుట్టూ పిచ్చి మొక్కలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని ముడమాల సచివాలయం పూర్తయిన పాత సచివాలయంలోని సిబ్బంది సచివాలయం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోతున్న అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు.

యధావిదంగా మొక్కలు పెరుగుతున్నాయి. కానీ వాటిని చూసి చూడనట్లుగా అధికారులు పట్టించుకోకపోవడం లేదు. వచ్చామా పోయామా అనేది తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం లేదు. దీంతో సచివాలయం లోకి గ్రామ ప్రజలు వెళ్లాలన్న భయపడుతున్నారు. విష పురుగులు సంచరిస్తున్నాయని పలువురు ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ సచివాలయం నూతనంగా ప్రారంభించిన ప్రయోజనం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం పంచాయతీ నిధులు కొంత ఈ కంప చెట్లను పిచ్చి మొక్కలుతొలగించేందుకు ఉపయోగించుకోకపోవడం ఉపాధి హామీ ద్వారా మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టే విషయంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని పిచ్చి మొక్కలు కంప చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు వైవియూలో మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప, రోటరీ క్లబ్, సహకారంతో ఈనెల 14వ తేదీన డా.ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ ఆవరణలో "మెగా మెడికల్ క్యాంప్" నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు మొదలయ్యే ఈ క్యాంపులో ప్రముఖ వైద్యులు డాక్టర్ వారణాసి ప్రతాప్ రెడ్డి, (డయాబెటిస్), డా.ఎ.వంశీధర్ (కార్డియాలజిస్ట్), డా.ఎ.విద్యాధర, (నేత్ర వైద్యుడు), డా. ఎం.డి.ఫర్హానుద్దీన్ (డెంటిస్ట్), వైవియు హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి ఆయావ్యాధులకు వైద్య సేవలు అందజేస్తారన్నారు.అన్ని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, రీసెర్చ్ స్కాలర్స్, అకడమిక్ కన్సల్టెంట్స్, విద్యార్థులు అందరూ "మెడికల్ క్యాంప్"కి హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు విజయవంతం

విశాలాంధ్ర - బద్వేలు : గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు సూచనల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కోర్టు భవనములు బద్వేలు వారి ఆధ్వర్యం లో నందిపల్లె గ్రామంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వైజె పద్మ, జూనియర్ సివిల్ జడ్జి బి గాయత్రి మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు లేకుండా ఏవైనా చిన్న చిన్న కేసులు ఉంటే సత్వర పరిష్కారం చేసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చుకోవాలని ఒకరినొకరు గౌరవించుకొని ప్రేమాభిమానాలతో బ్రతకాలని ఏవైనా సమస్యలు వస్తే లోకాదాలతో ద్వారా పరిష్కరించుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని హైకోర్టు వారు జిల్లా కోర్టు వారు నందిపల్లి గ్రామమును ఆదర్శ గ్రామముగా ప్రకటించేలా మీ గ్రామం ఉండాలని కోరారు ఈ సదస్సులో డివిఎస్ ఆర్ కృష్ణ, ప్రభుత్వ న్యాయవాది వి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు న్యాయవాదులు పాల్గొన్నారు, బద్వేల్ రూరల్ స్టేషన్ పోలీస్ వారి సహకారంతో జయప్రదం చేశారు.

పోరుమామిళ్ల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.వి.కొండారెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ళ ఎస్ఐగా ఆర్.వి.కొండారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో పలు స్టేషన్‌లలో పనిచేసి సాధారణ బదిలీలలో భాగంగా పోరుమామిళ్ళ ఎస్ఐగా మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ కొండారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు.

సిద్ధాంత పరమైన ఉద్యమాలకు సిద్ధం కావాలి :సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధాంత పరమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ప్రొద్దుటూరు ఏరియా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ సీపీఐ, అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకోవడమే కాకుండా పార్టీ విధి విధానాల పట్ల అవపోషణ పొంది పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాలు సాగించాలన్నారు. కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం మత తత్వ విధి విధానాలను అనుసరిస్తున్నారని దీని మూలంగా ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పోరాట పటిమ సాగించాలన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అవలంభిస్తున్న విధి విధానాలను గుర్తించి ప్రజలకు అవసరమైన సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. దేశ సమైక్యతను కాపాడే ఇండియా కూటమికి మద్దతుగా పార్టీ విధి విధానాలను ప్రతి ఒక్కరూ అవపోషణ చేసుకోవాలన్నారు. ప్రొద్దుటూరులో పార్టీ అనుబంధాలను, అనుబంధ సంఘాలను,

పార్టీ శాఖలను విస్తృత్తం చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహణ కల్పిస్తూ పారిశుధ్యం, తాగునీరు, సాగునీరు తదితర సమస్యలను పరిష్కరించే దిశగా ఉద్యమాలు చేయడం ప్రభుత్వ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటశివ, కౌన్సిల్ మెంబర్లు రామకృష్ణ, శివారెడ్డి, చంద్రశేఖర్, ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

దేవుని మాన్యాల కౌలు సొమ్ము చెల్లించకపోతే చర్యలు

విశాలాంధ్ర-చెన్నూరు : స్థానిక శ్రీ నాగేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన మాన్యాల కౌలు సొమ్మును చెల్లించాలని, లేకపోతే చర్యలు తప్పవని ఆయన కమిటి మెంబరు గంగసాని శివా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలయానికి దూప దీప నైవేద్యానికి సంబంధించి గతంలో దాతలు కొంత భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఈ భూములను మూడు సంవత్సరాలకు ఒకసారి ఈవో, ఆలయ కమిటీ ద్వారా కౌలుకు వేలంపాట వేయడం జరిగిందన్నారు. ఈ తరుణంలో మండలంలోని దుగ్గనపల్లె పొలంలో గల 5.50 ఎకరాల భూమికి వేలంపాట నిర్వహించగా ఆ వేలం పాటలో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి కౌలుకు తీసుకున్నాడన్నారు. మూడు సంవత్సరాలకు భాగంగా ప్రతి సంవత్సరం 80 వేల రూపాయలు చెల్లింపుతో మూడు సంవత్సరాలకు రెండు లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఆ ప్రజాప్రతినిధి మరొకరికి రూ. లక్ష చొప్పున కౌలుకు ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం మాత్రం కౌలు చెల్లించాడని, మిగిలిన రెండు సంవత్సరాల కౌలు డబ్బులు చెల్లించలేదని, ఇది ప్రశ్నించిన ఈవోను కూడా బెదిరింపులకు దిగడం సరికాదన్నారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి

విశాలాంధ్ర-రాయచోటి : ప్రతి ఒక్కరు ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని అన్నమయ్య జిల్లా అడిషనల్ డిఎం అండ్ హెచ్ శైలజ కోరారు. రాయచోటి పట్టణం మహిళా డిగ్రీ కాలేజీలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ పిసిఎస్, ఎల్‌డబ్ల్యుఎస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, మీకు తెలుసా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శైలజ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను ఆమె వివరించారు. ఎయిడ్స్ వ్యాధి, సుఖ వ్యాధు ల యొక్క వివరాలను తెలియజేశారు. కండోమ్ యొక్క ఉపయోగాలు ఎయిడ్స్ యాక్ట్ 2017 ఏఆర్‌టి మందులు ఏపీ ఎస్ ఏసి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌విటిఓ స్వాతి, పిసిఎస్ఎస్ ప్రాజెక్టు మేనేజర్ ఎల్ డబ్ల్యు ఎస్ అల్లావల్లి, ప్రిన్సిపాల్ చెన్నకేశవ రెడ్డి, ఆర్.ఆర్.సి కోఆర్డినేటర్ విశ్వ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

సంపద సృష్టితోనే పంచాయతీలకు ఆదాయం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : గ్రామాల్లో సేకరించి చెత్తను సంపదగా మార్చి గ్రామాలకు ఆదాయవనులను సమకూర్చుకోవాలని ఎంపీడీవో వరప్రసాదరావు పేర్కొన్నా రు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమములో భాగముగా రంగసముద్రం చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో హరిత రాయబారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా చెట్లను నాటారు. అనంతరం తడి పొడి చెత్త వేరు ప్లాస్టిక్ ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ పంచాయతీ రాజ్ విస్తరణాధికారి రాజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

ఖనిజ సంపద దోపిడీ..!

చోద్యం చూస్తున్న అధికారులు- రాత్రి సమయాల్లో వాహనాల సంచారం

ప్రభుత్వ పెద్దల ఆశయాలకు గండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలో ప్రభుత్వ పరిధిలోని పోరంబోకు, బంజరు, దేవాదాయ, ఇనామ్ భూముల నుండి కొందరు అక్రమార్కులు పెద్ద ఎత్తున గ్రావెల్, ఎర్రమట్టి తరలించుకుపోతున్నప్పటికీ సంబందిత శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శ లు బలంగా వినిపిస్తున్నాయి. తాజాగా మండల పరిధిలోని పెద్దనపాడు గుట్ట ప్రాంతం నుండి ఓ రాజకీయ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు యంత్రాల సాయంతో టిప్పర్ల ద్వారా ముఖ్యంగా ప్రొద్దుటూరుకు తరలించడం జరుగు తోంది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేనప్పటికీ ప్రభుత్వ శాఖల అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ తంతు తరచూ కొనసాగుతోందని ఈ ప్రాంత ప్రజలు పలువురు అంటు న్నారు. గ్రావెల్, సుద్ద, ఎర్రమట్టి ఇలా దోపిడీకి గురికావడం మండల వాసులను సైతం కలచివేస్తోంది. ప్రభుత్వ ఖజానా కు గండికొడుతూ అక్రమార్కులు రూ.లక్షలు ఆర్జిస్తున్నారని వారంటున్నారు. గ్రావెల్, ఎర్రమట్టి వాహనాలు ప్రొద్దుటూరు వైపు వెళు తుండడాన్ని మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. ప్రభుత్వ నియమ నిబంధనలను తమ ఇనుప పాదాల కింద తొక్కేసిన అక్రమార్కులకు అవినీతి అధికారుల, ఉద్యోగుల అండదండలు ఉండవని ఎవరైనా భావించగలరా ? యధేచ్ఛ అక్రమ రవాణా సాధ్యం కాగలదా అనే ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవు తా యి. అక్రమ రవాణాను అడ్డు కొని ఖనిజ సంపదను పరిరక్షించం డంటూ ఉన్న తాధికా రులకు అభ్యర్థించడం కూడా అనవసర ప్రయా సేనని చెప్ప వచ్చు. ఎందు కంటే ఈ విష యాలు వారికి కూడా తెలియ నివి కావు. అందరికీ అన్నీ తెలుసు అయినా దోపిడీ ఇలా కొనసాగుతూనే ఉంటుంది. సాక్షాత్తు జిల్లా ఉన్నతాధికా రుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ సదరు వ్యక్తులు ఇష్టానుసారం ఖనిజ సంపద దోపిడీకి పాల్పడుతుండడం విస్మయానికి గురిచేస్తోంది.

స్పష్టతనిచ్చిన ఎమ్మెల్యే ఆది : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎవరైనా నియమనిబంధనలకు విరుద్ధంగా ఖనిజ సంపదను అక్రమంగా రవాణా చేస్తున్న వారికి తన మద్దతు ఉండదని ప్రభుత్వ అధికారులు అలాంటి వాహనాలను అదుపులోకి తీసుకున్న సమయాల్లో తాను జోక్యం చేసుకోబోనని స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ఇదివరకే స్పష్టతనిచ్చారు. ఆయన బహిరంగంగానే అలాంటి వారు తన వద్దకు రావాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పిన సంగతి ప్రభుత్వ యంత్రాంగం ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని ఖనిజ సంపద దోపిడీపై కఠిన చర్యలకు ఉపక్రమించాల్సి ఉందని ఎమ్మెల్యే సన్నిహితులు పలువురు గుర్తుచేస్తున్నారు.

అమూల్ డైరీని మూసివేస్తే ఉద్యమిస్తాం

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు

విశాలాంధ్ర-మదనపల్లి : రైతుల వద్ద ఎక్కువ ధరకు పాలను కొంటున్న అమూల్ డైరీని మూసేయాలని ప్రయత్నిస్తే ఉద్యమిస్తామని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అమూల్ డైరీ లీటరుకు రూ. 37 నుంచి రూ. 43 లు చెల్లిస్తుండగా ప్రైవేటు డైరీ లు మాత్రం కేవలం రూ. 27 నుంచి రూ. 33 లే చెల్లిస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. అమూల్ డైరీ వారు లీటర్ పాలు రూ. 68 లకు విక్రయిస్తుండగా, ప్రయివేట్ డైరీ వారు మాత్రం రూ. 72 లకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నా రన్నారు. జిల్లాలోని రాజకీయ ఒత్తిడుల వల్ల లాభాల్లో నడుస్తున్న అమూల్ డైరీని మూసివేసి, ప్రైవేటు డైరీలకు ప్రయోజనం చేకూర్చేందుకు సిద్ధం అవుతున్నారన్నారని మండి పడ్డారు. అమూల్ డైరీ ప్రతీరోజు రైతుల దగ్గర నుంచి 24 లక్షల లీటర్ల పై చిలుకు పాలను సేకరిస్తున్నా రని, అటువంటి డైరీ ని మూసి వేస్తే రైతులకి గిట్టుబాటు ధర అందక వలసపోయే పరిస్థితి నెలకొంటుం దన్నారు. కావున అమూల్ డైరీ ని జిల్లాలో యధావిధిగా కొనసాగిం చలన్నారు. రైతులకు అధిక పాల ధర ఇస్తున్న డైరీలను కొనసాగించక పోతే రైతు సంఘం అధ్వర్యం లో ప్రజా సంఘాలను, రైతులను, రాజకీయపార్టీ నాయకులును కలుపుకుని రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీసుకొస్తామని ప్రకటనలో స్పష్టం చేసారు.

పాఠశాలలను తనిఖీ చేసిన మండల లీగల్ సర్వీస్ కమిటి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : హైకోర్టు జడ్జిలు జిల్లా జడ్జిలు ఆదేశాల మేరకు బాలికల ఉన్నత పాఠశాలలో తనిఖీలు భాగంగా మండల లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా బ్రహ్మంగారిమఠం మండల కేంద్ర పరిధిలో ఉన్న స్థానిక కస్తూరి బాయి బాలికల ఉన్నంత పాఠశాలను లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా బద్వేల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి ఆకస్మిక తనిఖీని చేపట్టారు. బాలికలతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టి అనంతరం విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని శుభ్రతపై పలు సూచనలను బాలికలకు తెలియజేశారు. ఆహారంపై బిల్డింగ్ భవనం టాయిలెట్స్ కూడా పరిశీలించారు. అధికారులు కూడా పలు సూచనలు ఇచ్చి న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయ చట్టాలపై బాలికలకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని విద్యార్థులు పోటీతత్వంతో చదవాలని మంచి భవిష్యత్తులో మార్గం నేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులకు పాఠశాల మంచి పేరు తేవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా బాయి బాలికల ఉన్నంత పాఠశాల ఎస్ఓ, సోమిరెడ్డిపల్లి అనూష వారి సిబ్బంది, బి.మఠం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గోపగుడిపల్లి ఫ్రీహోల్డ్ భూముల రీవెరిఫికేషన్‌ను తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర-రాయచోటి : మంగళవారం ఉదయం రామాపురం మండలం గోపగుడి పల్లి గ్రామంలో ఫ్రీ హోల్డ్ భూముల రీవెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఫ్రీ హోల్డ్ భూముల రీవెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా జరగాలని ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో రామాపురంతాసిల్దార్, పాల్గొన్నారు.

కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో కమిషనర్‌గా మంగళవారం వై.ఓ.నందన్ బాధ్యతలు చేపట్టారు. కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు కడప కార్పొరేషన్‌కు తదుపరి కమిషనర్ వచ్చే వరకు కమిషనర్‌గా ప్రభుత్వం అదనపు బాధ్యతల అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, సిఎండి ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టానని కడప కార్పొరేషన్‌లో అభివృద్ధి సంక్షేమం శానిటేషన్ వర్క్‌లపై దృష్టి సాధించి ప్రజలకు అందుబాటులో ఉంటూ మేయర్, పాలకమండలి, ప్రభుత్వం సహకారాలతో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఇంజనీరింగ్, శానిటేషన్, నగరపాలక అధికారులు, సిబ్బంది, ఆయనకు అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం

అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పీటీయం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444